ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com
WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త




: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

08-10-2025, బుధవారం

# ధాన్యం దిగుబడిలో తెలంగాణ రికార్డ్




.వానాకాలం సీజన్లో 148 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి ఉంటుందన్నారు.

. రాష్ట్ర వ్యాప్తంగా 67.57 లక్షల ఎకరాలలో సాగిన వరి సాగులో 40.75 లక్షల ఎకరాలలో సన్నాలు, 26.82 లక్షల ఎకరాలలో దొడ్డు వడ్ల సాగు చేశారన్నారు.

.రాష్ట్రంలో రికార్డు స్థాయిలో ధాన్యం ఇప్పటికే ఫిలిప్పిన్ దేశంతో అనేక దేశాలకు ఉత్పత్తి అవుతుందన్నారు.

**హైదరాబాద్, అక్టోబర్08:** ధాన్యం దిగుబడిలో తెలంగాణ యావత్ భారతదేశంలోనే సరికొత్త రికార్డు సృష్టించబోతుందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. వానాకాలం సీజన్లో 148 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి ఉంటుందన్నారు. దేశ చరిత్రలోనే ఇప్పటి వరకు ఇంతటి దిగుబడి ఎక్కడ నమోదు కాలేదని మంత్రి అన్నారు. వానాకాలం ధాన్యం కొనుగోలుపై పౌర సరఫరాల కేంద్ర కార్యాలయంలో మంత్రి మంగళ వారం సమీక్ష నిర్వహించారు. సమావేశంలో పౌర సరఫరాల శాఖా కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, డైరెక్టర్ తోపాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ. నీటిపారుదల విస్తరణతో తెలంగా ణా రాష్ట్రం సాధించిన వృద్ధి ధాన్యం దిగుబడిలో ప్రస్ఫుటమవు తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 67.57 లక్షల ఎకరాలలో సాగిన వరి సాగులో 40.75 లక్షల ఎకరాలలో సన్నాలు, 26.82 లక్షల ఎకరాలలో దొడ్డు వడ్ల సాగు చేశారన్నారు. ఇందులో సన్నాలు 90.46 లక్షల మెట్రిక్ టన్నులు, దొడ్డు రకం 57.84 లక్షల మెట్రిక్ టన్నులు మొత్తం కలిపి 148.30 లక్షల ధాన్యం దిగుబడి అంచనా వేస్తున్నట్లు మంత్రి తెలిపారు. తెలంగాణా రాష్ట్రం ఆవిర్భావం తరువాత ఇంత పెద్ద ఎత్తున ధాన్యం దిగుబడి అరుదైన రికార్డుగా మంత్రి అభివర్ణించారు. భారతదేశ చరిత్రలోనే ఇది సరికొత్త రికార్డుగా నమోదు అవుతుందన్నారు. ఎన్నో సవాళ్ళను ఎదుర్కొని అరుదైన రికార్డు నెలకొల్పిన ఘనత తెలంగాణా రైతాంగానికి చెందుతుందన్నారు. అదే సమయంలో కొనుగోళ్లలోను రాష్ట్రం యావత్ భారతదేశానికి మార్గదర్శనంగా నిలుస్తోందన్నారు. 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేసిందన్నారు. కనిష్ట మద్దతు ధర కింద కొనుగోలు మొత్తానికి రూ. 21,112 కోట్ల రూపాయలు అవుతుందని అంచనా వేస్తున్నట్లు మంత్రి చెప్పారు. ఇందులో నేరుగా రైతులకు చెల్లింపుల కింద రూ.19,112కోట్లు ఖర్చు కానున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం బియ్యం సబ్సిడీ నిమిత్తం చెల్లించాల్సి న రూ.6,500కోట్లు తక్షణమే విడుదల చేయాలని మంత్రి ఉత్తమ్ డిమాండ్ చేశారు. తెలంగాణా రాష్ట్రంలో పండిస్తున్న సన్నాలకు అంతర్జాతీయ స్థాయిలో అధిక డిమాండ్ పలుకుతుందన్నారు. ఇప్పటికే ఫిలిప్పిన్ దేశంతో అనేక దేశాలకు ఉత్పత్తి అవుతుందన్నారు. రాష్ట్రంలో రికార్డు స్థాయిలో ధాన్యం దిగుబడి>>2



# ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కొత్త దిశ

**విజయవాడ, అక్టోబర్08:** ఆంధ్రప్రదేశ్‌లో గత ఐదేళ్ల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో అభివృద్ధి పూర్తిగా నిలిచిపోయిందని ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ విమర్శించారు. ఆయన ప్రకారం, ఆకాలంలో పెట్టుబడిదారుల విశ్వాసందెబ్బతిన్నది. అమరావతి నిర్మాణానికి సింగపూర్ భాగస్వామ్యాన్ని రద్దు చేయడం, విద్యుత్ ఒప్పందాలను వెనక్కి తీసుకోవడం వంటి నిర్ణయాలు రాష్ట్రానికి నష్టం చేశాయని అన్నారు. పోలవరం ప్రాజెక్టు తమ ప్రభుత్వంలో 72 పూర్తయినా, గత ఐదేళ్లలో కేవలం 3మాత్రమే ముందుకు సాగిందని విమర్శించారు. పెట్టుబడుల పెరుగుదల, బ్రాండ్ ఏపీ పునర్నిర్మాణం లోకేశ్ తెలిపారు తాము అధికారంలోకి వచ్చిన తర్వాత బ్రాండ్ ఆంధ్రప్రదేశ్"ను పునరుద్ధరించేందుకు కృషి చేస్తున్నామని. గడచిన 17 నెలల్లోనే 10.7 ట్రిలియన్ విలువైన పెట్టుబడులు ఖరారయ్యాయని, అనేక ప్రాజెక్టులు నిర్మాణ దశలో ఉన్నాయని వివరించారు. ఎల్జీ, ఆర్సెలర్ మిట్టల్ వంటి ప్రముఖ సంస్థలు పెట్టుబడులకు ముందుకు వస్తుండటం రాష్ట్రంపై తిరిగి విశ్వాసం >>2

# భారత్-రష్యా స్నేహ బంధానికి కొత్త మైలురాయి



**న్యూఢిల్లీ, అక్టోబర్ 08:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ జన్మదినం సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ టెలిఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంలో ఇరువురు నేతలు సౌహార్దపూర్వకంగా మాట్లాడుతూ భారత్-రష్యా సంబంధాలపై చర్చించారు. పుతిన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మోదీ, ఆయనకు దీర్ఘాయుష్షు, ఆరోగ్యం కలగాలని ఆకాంక్షించారు. ద్వైపాక్షిక బంధాలు మరింత బలపడాలనే సంకల్పాన్ని ఇరువురు నేతలు పునరుద్ఘాటించారు. భారత్-రష్యా మధ్య ఉన్న స్నేహం శతాబ్దాల చరిత్ర కలిగిందని, నేడు అది వ్యూహాత్మక భాగస్వామ్యంగా ఎదిగిందని మోదీ పేర్కొన్నట్లు తెలుస్తోంది. ఈ ఫోన్ సంభాషణలో ఇరువురు నాయకులు రక్షణ, ఇంధనం, వాణిజ్యం, అంతరిక్షం, విద్య, సాంకేతికత రంగాల్లో సహకారాన్ని విస్తరించే దిశగా చర్చించారు. రష్యా నుండి చమురు దిగుమతులు, రక్షణ పరికరాల సరఫరా, అణుశక్తి ప్రాజెక్టుల పురోగతిపై కూడా సమీక్ష జరిగింది. అంతర్జాతీయ రాజకీయ పరిణామాలు ముఖ్యంగా ఉక్రెయిన్ యుద్ధం, గ్లోబల్ సప్లై చైన్ ఇబ్బందులు, అంతర్జాతీయ వాణిజ్య ఒత్తిడుల నేపథ్యంలో ఇరువురు దేశాలు పరస్పర సహకారాన్ని కొనసాగించాలనే అభిప్రాయానికి వచ్చాయి. పుతిన్ భారతదేశంతో ఉన్న విశ్వాసపూర్వక సంబంధాలను మరింత బలోపేతం చేయాలనే ఆకాంక్ష వ్యక్తం చేశారని రష్యా విదేశాంగ వర్గాలు తెలిపాయి. ఈ ఏడాది డిసెంబర్ నెలలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత పర్యటన చేయనున్నారు. ఈ పర్యటనలో ఇరు దేశాల మధ్య పలు కీలక ఒప్పందాలు కుదరనున్నాయి. ముఖ్యంగా రక్షణ ఉత్పత్తి, అణుశక్తి సహకారం, ఇంధన సరఫరా, ద్వైపాక్షిక పెట్టుబడులు వంటి అంశాలపై చర్చలు జరుగుతాయి. నరేంద్ర మోదీ ఈ పర్యటనను భారత్-రష్యా స్నేహ బంధానికి కొత్త మైలురాయి"గా పేర్కొన్నారు. రష్యా పర్యటన ద్వారా ఇరుదేశాల ఆర్థిక, వ్యూహాత్మక, సాంస్కృతిక సంబంధాలు మరింత పటిష్ఠమవుతాయని విదేశాంగ వర్గాలు అంచనా వేస్తున్నాయి. పుతిన్ పుట్టినరోజు సందర్భం, రాబోయే పర్యటన రెండు దేశాల మధ్య ఉన్న మైత్రికి కొత్త ఊపునిస్తాయని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

# అమెరికాకు నో చెబుతున్న భారత్ స్టూడెంట్స్!




**న్యూఢిల్లీ, అక్టోబర్08:** అమెరికా ప్రభుత్వం ఇటీవల తీసుకొస్తున్న కొత్త వీసాఆంక్షలు, కఠినమైన నియమాలు భారతీయ విద్యార్థులపై ప్రభావం చూపుతున్నాయి. విద్య కోసం అమెరికాకు వెళ్లాలనుకునే భారతీయ విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోతోందని తాజా డేటా సూచిస్తోంది. ట్రేడ్.జీవోవి విడుదల చేసిన గణాంకాల ప్రకారం, 2024 ఆగస్టుతో పోలిస్తే ఈ ఏడాది (2025) అమెరికాకు వెళ్లిన భారతీయ విద్యార్థుల సంఖ్య 44 శాతం తగ్గింది. ఇది గత దశాబ్దంలో అత్యధికంగా నమోదైన తగ్గుదలగా భావిస్తున్నారు. ట్రంప్ ప్రభుత్వం తీసుకువస్తున్న వీసా స్క్రీనింగ్ ప్రక్రియలు, ఇమ్మిగ్రేషన్ పాలసీల కఠినత వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ముఖ్యంగా ట్రంప్ విధానాల ప్రకారం స్టూడెంట్ వీసాలు జారీ చేసే ప్రక్రియలో కొత్త రూల్స్ అమలు అవుతున్నాయి. >>2

# దీపావళికి హాలిడే ప్రకటించిన కాలిఫోర్నియా



**కాలిఫోర్నియా, అక్టోబర్08:** భారతదేశంలో దీపావళి అనేది అత్యంత ప్రాముఖ్యత కలిగిన పండుగలలో ఒకటి. దీపాల వెలుగులు, ఆహ్లాదకర మైన వాతావరణం, కుటుంబ సభ్యులతో కలసి గడపడం, మిఠాయిలు, రంగోలిఅలంకరణలు-ఇవన్నీ దీపావళి ప్రత్యేకత. దేశవ్యాప్తంగా ఈపండుగను ప్రజలు ఘనంగా జరుపుకుంటారు. అయితే, భారతీయుల సంస్కృతి ప్రపంచవ్యాప్తంగా విస్తరించబడి, వివిధ దేశాల్లో నివసిస్తున్న భారతీయులు కూడా ఈ పండుగను ఉత్సాహంగా జరుపుకుంటున్నారు. వారు తమ ఆహార, సంప్రదాయాల ప్రకారం దీపావళిని గమనించి, కుటుంబసభ్యులు, మిత్రులతో కలిసి సంతోషంగా ఈ ఉత్సవాన్ని ఆస్వాదిస్తారు. లాగే ఇతర దేశాల్లో నివసిస్తున్న భారతీయులు కూడా ఉన్నచోటే పండుగచేసుకునిమురిసిపోతుంటారు. అయితే అక్కడ పండుగ రోజు సెలవు దొరక్క అనేక మంది ఇబ్బంది కూడా పడుతుంటారు. అలాంటి వారి కోసమే అమెరికా ఓ శుభవార్త చెప్పింది. అధికారిక సెలవుదినంగా ప్రకటించింది కాలిఫోర్నియా ముఖ్యంగా ఆ దేశంలో ఎక్కువ మంది భారతీయులు ఉండడంతో. వారికి ఇష్టమైన దీపావళి పండుగ రోజును అధికారిక సెలవు దినంగా ప్రకటించింది కాలిఫోర్నియా. దీపావళి పండుగను రాష్ట్రంలోని >>2

# తిరుపతి టూ ఢిల్లీ ఎర్ర చందనం స్మగ్లింగ్




**తిరుమల, అక్టోబర్08:** ఎపి, ఢిల్లీ పోలీసులు సంయుక్త ఆపరేషన్లో భారీగా ఎర్రచందనం నిల్వలను పట్టుకున్నామని స్పెషల్ టాస్క్ ఫోర్స్ పోలీసులు తెలిపారు. ఈ కథనాన్ని నిర్ధారిస్తూ ఎపిడిజిపి హరిష్కుమార్‌గుప్తా కార్యాలయంనుంచి ఒక ప్రకటన విడుదల చేసారు. ఢిల్లీలో తుగ్లకా బాద్లోని గోదాములపై నిర్వహించిన దాడుల్లో సుమారు 10 టన్నుల దుంగ లను స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. పట్టుకున్న ఏ గ్రేడ్ చందనం విలువ సుమారు రూ. 11 కోట్ల విలువ ఉంటుందని ఈ సందర్భంగా పోలీసు అధికారులు వెల్లడించారు. హైదరాబాద్, ముంబైకి చెందిన ఇద్దరు ఎర్రచందనం స్మగ్లర్లను అరెస్ట్ చేశామనీ, హరియాణాకు చెందిన మరో నిందితుడు పరారీలోఉన్నాడని వివరించారు. ఎర్రచందనం తిరుపతి నుంచి ఢిల్లీకి అక్రమంగా తరలించినట్టు గుర్తించామని అధికారులు పేర్కొన్నారు. ఎపి, ఢిల్లీ పోలీసుల సంయుక్త ఆపరేషన్లో స్పెషల్ టాస్క్ ఫోర్స్ బృందం భారీగా ఎర్రచందనం నిల్వలను స్వాధీనం చేసుకుంది. ఎపి నుంచిఢిల్లీకి తరలించిన సుమారు10 టన్నుల ఎర్రచందనాన్ని సంబంధిత సమాచారంతో పట్టుకున్నారు. ఢిల్లీలోని తుగ్లకాబాద్లో ఎర్రచందనం బయటపడింది. అంతేకాకుండా ఢిల్లీ, ఎపి పోలీసులు హైదరాబాద్, >>2

# 10 నుంచి రచ్చబండ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ



**విజయవాడ, అక్టోబర్08:** 10 నుంచి రచ్చబండ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై వైఎస్సార్సీ పోరు ఉధృతం పార్టీ నేతలతో మాజీ సిఎం జగన్ సమావేశంలో కీలక నిర్ణయం విజయవాడ : రచ్చబండ కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ విధానా లకు వ్యతిరేకంగా కోటి సంతకాలు సేకరిస్తామని వైఎస్సార్సీ అగ్రనేత, మాజీ సిఎం జగన్ వెల్లడిం చారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కనీసం ప్రతి పంచాయతీ నుంచి 500 మందితో సంతకాలు సేకరిస్తామన్నారు. మంగళవారం తాడేపల్లిలోని పార్టీకేంద్ర కార్యాలయంలోపార్టీ నేతలతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన పలు కీలక విషయాలను వెల్లడించారు. అక్టోబరు 9న నర్సీపట్నం మెడికల్‌కాలేజీని వైఎస్సార్సీ అధినేత జగన్ సందర్శించనున్నట్లు తెలిపారు. అక్టోబరు 10 నుంచి నవం బర్ 22వరకూ రచ్చబండ కార్యక్రమం చేపట్టనున్నామన్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై కరపత్రాలు పంపిణీ చేయనున్నట్టు జగన్ చెప్పారు. అక్టోబరు 28న నియోజకవర్గ కేంద్రాల్లో ర్యాలీలు ఉంటాయి. నియోజకవర్గ స్థాయిలో ఉన్న అధికారికి డిమాండ్ పత్రాలను సమర్పించాలి. జిల్లా కేంద్రాల్లో నవంబరు12న ర్యాలీలు జరుగుతాయి. ఒకజిల్లాలో నేనుకూడా పాల్గొంటాను. నవంబరు 23న నియోజకవర్గ కేంద్రాల నుంచి సేకరించిన సంతకాలు జిల్లా కేంద్రానికి చేరుకుంటాయి. నవంబరు 24నసేకరించిన సంతకాలతోకూడిన వాహనాలను జిల్లా కేంద్రంలో జెండా ఊపి విజయ వాడకు తరలిస్తారు. సేకరించిన ఈ సంత కాలు గవర్నర్కు అప్పగించే కార్యక్రమం తదుపరి జరుగుతుంది అని వైఎస్ జగన్ తెలిపారు. వైఎస్సార్సీ హయాంలో విద్యార్థుల డ్రాపౌట్లు లేవు. కూటమి పాలనలో ప్రభుత్వ స్కూళ్లలో ఐదు లక్షల మంది విద్యార్థులు తగ్గిపోయారు. రైతులు ఎరువుల కోసం రోడ్డెక్కుతున్నారు. ఎరువుల పంపిణీలో కూడా స్కాంలు జరుగుతున్నాయి. దళారీలతో చేతులు కలిపారు. ప్రజారోగ్య వ్యవస్థను పూర్తిగా దెబ్బతీశారు. పేదలను ఇంకా అన్యాయం చేస్తున్నారు. వారిని మరింత పేదరికంలోని నెడుతున్నారు అని జగన్ మండిపడ్డారు. భవిష్యత్తులో కూడా ఉచితంగా నాణ్యమైన వైద్యం అందనీయకుండా కూటమి ప్రభుత్వం చేస్తున్నదని విమర్శించారు. ప్రతి జిల్లాల్లో గవర్నమెంటు కాలేజీ ఉండాలన్న సంకల్పంతో వైఎస్సార్సీ హయాంలో 17 మెడికల్ కాలేజీలు పెట్టాం. ప్రభుత్వం స్కూళ్లు, >>2

# ప్రభుత్వ పాఠశాలల్లో 16.70 లక్షల మందివిద్యార్థులు



**హైదరాబాద్, అక్టోబర్07:** తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల్లో 16.70 లక్షల మందివిద్యార్థులు రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో 16,70,000 మంది విద్యార్థులు విద్యను అభ్యసి స్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలలు 21,863 కొనసాగుతున్నాయి. వాటిల్లో 16.70 లక్షల మంది చదువు కుంటున్నారు. రాష్ట్రంలో 18,250 (ప్రైమరీ స్కూల్స్, 3143 అప్పర్ ప్రైమరీ స్కూల్స్, 4704 ఉన్నత పాఠశాలలు( హైస్కూల్స్ కొన సాగుతున్నాయి. మొత్తం 21,863స్కూల్స్ కొనసాగుతున్నాయి. ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలలు కాకుండా >>2

# టెక్నాలజీ మానవాళికి ఉపయోగపడాలి

**హైదరాబాద్ (గచ్చిబౌలి), అక్టోబర్07:** టెక్నాలజీ మానవాళికి ఉపయోగపడే విధంగా ఉండాలని, దానిని భర్తీ చేయకూడదని తెలంగాణ రాష్ట్ర గవర్నర్, హెచ్ సియు చీఫ్ రెక్టార్ జిష్ణుదేవ్ వర్మ అభిప్రాయపడ్డారు. విద్య సమాజంలో సమ గ్రమైన, అందరికీ సమానమైన సమాజాన్ని నిర్మిం చే విధంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూని వర్సిటీ 25వ స్నాతకోత్సవ వేడుకలను మంగళ వారం బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాల యం ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మతో కలిసి భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు, ఎక్జిక్యూటీవ్ చైర్మన్ క్రిష్ణ ఎల్లా ముఖ్యఅతిధులుగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఈ సంవత్సరం మొత్తం 1717మంది గ్రాడ్యుయేషన్ పూర్తి చేసినట్లు ప్రక టించగా, అందులో 990 మంది తమ పట్టాలను అందుకున్నారు. అనంతరం గవర్నర్ జిష్ణుదేవ్వర్మ మాట్లాడుతూ మెరుగైన భవిష్యత్తుకుఆలోచన, విద్యార్థుల కష్టానికి వేడుకగా స్నాత కోత్స వాన్ని అభివర్ణిం అభివర్ణించారు. మానవుడి ఉనికి అంతిమ లక్ష్యం మేధస్సును పెంచడమే కావాలని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మాటలను ఉటం కించారు. నేటి యువతకు అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని సమాజానికి, తోటి వారికీ సేవ చేసేందుకు ఉపయోగించాలని సూచించారు. పట్టాలు అందుకున్న గ్రాడ్యుయేట్లు వినయాన్ని వదులుకోవద్దని, ఇతరులకు అవకాశాలు సృష్టించే విధంగా ఎదగాలని పిలుపునిచ్చారు. భారత్ బయోటెక్ వ్యవస్థాపకుడు క్రిష్ణ ఎల్లా మాట్లాడుతూ భారతదేశాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లాలంటే మన యువత ఆవిష్కరణలు, నైపుణ్యం మీద దృష్టి సారించాలని సూచించారు. విశ్వవిద్యాలయం డిగ్రీ పట్టాను ఇస్తుందని, కానీ ఉత్తమ ఆవిష్కరణ, నైపూణ్యం జీవితంలో ముందుకు తీసుకువెళ్తాయని అన్నారు. నేటి విద్యార్థులు ఉద్యోగాల వేటలో పడి ఉద్యోగ అన్వేషకులుగా మారుతున్నారని, ఉద్యోగ సృష్టికర్తలుగా మారాలని >>2



# అమెరికాకు నో చెబుతున్న భారత్ స్టూడెంట్స్!

>>విద్యార్థులు పార్ట్‌టైమ్ ఉద్యోగాలు చేయడంపై పరిమితులు, వీసా రీన్యువల్‌కు అదనపు ధృవీకరణలు, భద్రతా తనిఖీల పెరుగుదల వంటి అంశాలు విద్యార్థులను వెనుకకు తగ్గిస్తున్నాయి. అదనంగా, అమెరికాలో లివింగ్ కాస్ట్, రెంట్, హెల్త్ ఇన్స్యూరెన్స్ ఖర్చులు భారీగా పెరగడం కూడా ప్రధాన కారణంగా పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో అనేకమంది భారతీయ విద్యార్థులు తమ దృష్టిని ఇతర అభివృద్ధి చెందిన దేశాలపైకి మళ్లిస్తున్నారు.ప్రస్తుతం భారతీయ విద్యార్థులు యూకే,కెనడా,ఆస్ట్రేలియా,జర్మనీవంటిదేశాలను ప్రత్యామ్నాయగమ్యస్థానాలుగా ఎంచుకుంటున్నారు.ఈ దేశాల్లో విద్యార్థులకు అనుకూల వీసా పాలసీలు,తక్కువ లివింగ్ కాస్ట్,మరియు సులభమైన వర్క్ పర్మిట్లు అందుబాటులో ఉండటం ప్రధాన ఆకర్షణగా మారింది.ముఖ్యంగా జర్మనీ వంటి దేశాలు ఇంజనీరింగ్, సైన్స్,రీసెర్చ్ రంగాల్లో స్కాలర్‌షిప్ అవకాశాలు అందిస్తున్నాయి.నిపుణుల అంచనా ప్రకారం,ట్రంప్ ప్రభుత్వం వీసా పాలసీలను సడలించకపోతే రాబోయే సంవత్సరాల్లో అమెరికా స్థానంలో ఇతర దేశాలు భారత విద్యార్థుల ప్రధాన విద్యా గమ్యస్థానాలుగా మారే అవకాశం ఉంది.

# తిరుపతి టూ ఢిల్లీ ఎర్ర చందనం స్మగ్లింగ్

>>ముంబయికి చెందిన ఇద్దరు ఎర్రచందనం స్మగ్లర్లను అరెస్టు చేశారు.పోలీసుల అదుపులో ఎర్రచందనం స్మగ్లర్లు ఇర్ఫాన్,అమిత్పవార్ ఉన్నారు.అయితే హరియాణాకు చెందిన మరో ఎర్రచందనం స్మగ్లర్ పరారీలో ఉన్నాడు.ఎర్రచందనం దుంగలను తిరుపతి నుంచి ఢిల్లీకి తరలించినట్లు సమాచారం.

# 10 నుంచి రచ్చబండ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ

>> ఆస్పత్రులు, బస్సులు ఎందుకు నడుపుతుంది? అలా చేయకపోతే ప్రైవేటు వాళ్లు ప్రజలను దోచుకుంటారు. ఇవి నడపకపోతే ప్రజలు తీవ్రంగా నష్టపోతారు. ఈ విషయాన్ని ప్రజలకు బాగా అర్థమయ్యేలా చెప్పాలి అని జగన్ సూచించారు. అమరావతికి 50వేల ఎకరాలు సరిపోవని, మరో 50వేల ఎకరాలు సిఎం చంద్రబాబు సేకరిస్తున్నారు. మొదటి 50 వేల ఎకరాలకే మౌలిక సదుపాయాల కోసం రూ.1లక్ష కోట్లు ఖర్చు అవుతుందని చంద్రబాబు చెప్పారు. ఇప్పుడు కేవలం మౌలిక సదుపాయాలకే రూ.2 లక్షల కోట్లు అవుతుందని చెప్తున్నారు. అలాంటి లక్షల మందికి, కోట్ల మందికి వైద్యం అందించి, చిరస్థాయిగా నిలబడే ఆస్తులైన మెడికల్ కాలేజీలను అప్పనంగా అమ్మేస్తున్నారు? ఐదేళ్లలో రూ.5వేల కోట్లు పెట్టలేరా? ఇవన్నీ ప్రజల్లోకి తీసుకెళ్లాలి, ప్రజల్లో చైతన్యం చేయాల్సిన అవసరం ఉంది అని నేతలను ఉద్దేశించి జగన్ అన్నారు.వైయస్ జగన్ను కలిసిన కాకినాడ మత్స్యకారులు బోటు కొనుక్కోవడానికి కన్యాకుమారి వెళ్లి, బోటుతో సహా తిరిగి వస్తుండగా, తమ జలాల్లోకి ప్రవేశించారంటూ కాకినాడకు చెందిన నలుగురు మత్స్యకారులను శ్రీలంక కోస్టుగార్డు సిబ్బంది అదుపులోకి తీసుకున్నారు. ఆ సమయంలో బోటులో చేపలు కూడా లేనప్పటికీ, వారిని శ్రీలంక కోర్టులో ప్రవేశపెట్టడంతో జైలుకు పంపారు. విషయాన్ని ఇక్కడ తమ వారికి తెలియజేయడంతో, వైయస్సార్ నాయకుడు, కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి చొరవ తీసుకున్నారు. ఇక్కడి అధికారులకు పూర్తి వివరాలు చెప్పి, శ్రీలంక అధికారులకు సమాచారం పంపించారు. దీంతో 54 రోజుల తర్వాత కాకినాడకు చెందిన నలుగురు మత్స్యకారులు శ్రీలంక జైలు నుంచి విడుదలయ్యారు. శ్రీలంక జైలు నుంచి తమ విడుదలకు చొరవ చూపించిన ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసిన వారు, మంగళవారం వైయస్సార్సీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి,పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్ మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.మాజీమంత్రులు కురసాల కన్న బాబు,దాడిశెట్టి రాజా ఆధ్వర్యంలో వైయస్ జగన్ను కలిసిన మత్స్యకారులు పంతాడ బ్రహ్మానందం,పి.శ్రీను.. తాము శ్రీలంక చెర నుంచి వైయస్సార్సీ చొరవ వల్లే బయటపడినట్లు చెప్పారు. వైయస్సార్సీ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు సీహెచ్. చక్రవర్తి, కృష్ణా జిల్లా మత్స్యకార సంఘం నాయకుడు కోలా హరికృష్ణ తదితరులు వైయస్ జగన్ ను కలిసిన ఉన్నారు.

# టెక్నాలజీ మానవాళికి ఉపయోగపడాలి

>> పిలుపునిచ్చారు. దేశంలో ఉన్న సామాజిక సమస్యలకు పరిష్కారాలను కనుగొనాలని సూచించారు. కోవిడ్ మహమ్మారి సమయంలో భారతీయ శాస్త్రవేత్తల సందేహాలు వ్యక్తం చేశారని, కానీ కోవిడ్ వ్యాక్సిన్ను సొంతంగా తయారు చేసి భారతీయుల సైనను, మేధోసంపత్తిని ప్రపం చానికి చూపించామన్నారు. హెచ్సీయు వైస్ చాన్సిలర్ బిజె.రావు మాట్లా డుతూ హైదరాబాద్సెంట్రల్ యూనివర్సిటీ ఒక విశ్వవిద్యాలయం మాత్రమే కాదని, ఇది ఒక గ్రీన్ క్యాంపస్ అని అన్నారు.ప్రపంచ క్యూఎస్ ర్యాంకింగ్స్ లో హెచ్సీయు గత సంవత్సరం ఉన్న 372 నుంచి ఈ సంవత్సరం 335కు చేరిందని తెలిపారు. ఆరోగ్య సంరక్షణ, నూతన టెక్నాల జీలో సవాళ్లను పరిష్కరించేందుకు 6 విశ్వవిద్యాల యాలను అనుసంధానం చేస్తూ 100కోట్లతో ఏర్పాటు చేసిన ఎఎన్ఆర్ఎఫ్ ప్రాజెక్టుకు హెచ్సీయు నాయకత్వం వహిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ సందర్భంగా దృష్టి లోపాన్ని అధిగమించి ఎం.ఎ.పొలిటికల్ సైన్స్ పట్టా అందుకున్న విద్యార్థిని గోపితేజస్వీక్ ఓబిసి కేటగిరి గోల్డె డల్ను అందజేశారు.

# ధాన్యం దిగుబడిలో తెలంగాణ రికార్డ్

>> అయిన నేపద్యంలో ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిలువ ఉంచేందుకుగాను గిడ్డంగుల కొరత ఉండడం పట్ల మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. భారత ఆహార సంస్థ ఆధ్వర్యంలోని గిడ్డంగులు 22.61 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థం ఉండగా ఇప్పటికే 21.72 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం నిలువలతో అవి నిండి పోయాయన్నారు.కేవలం 0.89 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం నిలువ ఉంచేందుకు మాత్రమే ఖాళీ ఉందన్నారు.అయితే ప్రస్తుతం 20 లక్షల మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్ ను వినియోగించే రాష్ట్రాలకు రవాణా చేయక పోవడంతో ఎఫ్.సి.ఐ గిడ్డంగులలో అవి పేరుకపోయాయన్నారు.దీంతో వానాకాలం కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిలువ ఉంచేందుకు స్థలం కొరవడిందన్నారు.కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని బాయిల్డ్ రైస్ను వినియోగించే రాష్ట్రాలకు సత్వరమే తరలించాలని మంత్రి కేంద్రాన్ని కోరారు. 201920లో 72 లక్షల మెట్రిక్ టన్నుల నుండి 202526 నాటికి ఏకంగా 148.30 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడికి చేరిందంటే నీటిపారుదల శాఖా సాధించినవిజయానికి సంకేతమన్నారు.ధాన్యంకొనుగోళ్ల అంశంలోఅధికారులు ఎఫ్.సి.ఐతో సమన్వయం చేసుకుని ప్రణాళికలు రూపొందించు కోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు.

# దీపావళికి హాలిడే ప్రకటించిన కాలిఫోర్నియా

>>అధికారిక సెలవు దినంగా గుర్తిస్తూ.గవర్నర్ గావిన్ న్యూసమ్ అక్టోబర్ 6వ తేదీన కొత్త బిల్లుపై సంతకం చేశారు.ఈ చారిత్రక నిర్ణయాన్ని ఇండియన్అమెరికన్ వర్గాలు, శాసన సభ్యులు ఘనంగా స్వాగతిస్తున్నారు.ఈ కొత్త చట్టం ప్రకారం.దీపావళి పండుగ రోజున పబ్లిక్ స్కూళ్లు, కమ్యూనిటీ కాలేజీలు సెలవు ప్రకటించుకునేందుకు వీలు కలుగుతుంది.దీపావళి పండుగను అమెరికాలో సెలవు రోజుగా అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు కూడా ఈ పండుగను పురస్కరించుకుని.జీతంతో కూడిన సెలవు తీసుకునే వెసులుబాటు లభిస్తుంది.దీపావళి పండుగను అమెరికాలో సెలవు రోజుగా ప్రకటించాలని ప్రతిపాదిస్తూ.గతంలో ఆ దేశ కాంగ్రెస్‌లో ఓ బిల్లును తీసుకు వచ్చిన విషయం అందరికీ తెలిసిందే.అయితే ఇప్పుడు దాన్ని కాలిఫోర్నియా స్టేట్ అసెంబ్లీ ఆమోదించింది.ఈ బిల్లుకు అసెంబ్లీ సభ్యులు దర్శన పటేల్,ఆష్ కల్రా సహస్పాన్సర్‌లుగా వ్యవహరించారు. అయితే వీరిద్దరూ కలిసి ప్రవేశపెట్టిన బిల్లుపై తాను సంతకం చేశానని న్యూసమ్ పేర్కొన్నారు. కాలిఫోర్నియా ఈ గుర్తింపును సాధించిన వెస్ట్ కోస్ట్‌లోని మొట్టమొదటి రాష్ట్రంగా నిలిచింది.అలాగే భారతీయ పర్వదినానికి ఈరకమైన గుర్తింపు ఇచ్చిన మూడో రాష్ట్రంగా కాలిఫోర్నియా రికార్డు సాధించింది. గతంలోనే పెన్సిల్వేనియా, న్యూయార్క్ వంటి రాష్ట్రాలు ఇలాంటి చర్యలు తీసుకున్నాయి

# ప్రభుత్వ పాఠశాలల్లో 16.70 లక్షల మందివిద్యార్థులు



>> పాఠశాల విద్య శాఖ ఆధ్వర్యంలో కస్తూర్బాగాంధీ విద్యాలయాలు(కెజిబివి),మోడల్ స్కూల్స్,అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్స్,తెలంగాణ గవర్నమెంట్ రెసిడెన్షియల్ స్కూల్స్ కూడా కొనసాగుతున్నాయి.వాటిల్లో మరో 2.70 లక్షల మంది చదువుతున్నారు.రాష్ట్రంలో మొత్తం ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలు 41 వేలు మొత్తం విద్యార్థులు 62 లక్షల మంది495 కేజిబివిల్లో 1,27,198 మంది విద్యార్థులున్నారు. 194 మోడల్ స్కూల్స్1,03,000 మంది ఉన్నారు.35 ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్స్ 18,360 మంది కొనసాగుతుండగా.. 29 అర్బన్ రెసిడెన్షిల్ స్కూల్స్లో 2174 మంది విద్యను కొనసాగిస్తున్నారు.వీటితో కలిపితే మొత్తం ప్రభుత్వ పాఠశాలల్లో 19.50 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు.అయితే రాష్ట్రంలో పాఠశాల విద్య శాఖ ఆధ్వర్యంలో ప్రైవేటు పాఠశాలలు సుమారు 11వేల వరకు కొనసాగుతున్నాయి. వాటిలో సుమారు 40 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల కంటే ప్రైవేటు పాఠశాలల్లో రెండింతల మంది విద్యను అభ్యసిస్తున్నారు. వివిధ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సుమారు 1023 గురుకులాలు కొనసాగుతుండగా వాటిలో సుమారు 2.50 లక్షల మంది చదువుతున్నారు.మొత్తంగా రాష్ట్రంలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు 41 వేలకుపైగా కొనసాగుతుండగా వాటిలో 62 లక్షల మందివిద్యార్థులు చేరినట్టు యుడైస్ లెక్కలు చెబుతున్నాయి.ప్రభుత్వ పాఠశాలల కంటే ప్రైవేటు పాఠశాలలు తక్కువ ఉన్నప్పటికీ వాటిల్లోనే ఎక్కువ మంది విద్యార్థు చదువుతున్నారు. విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తిగా ఉచిత విద్యను అందిస్తూ,మధ్యాహ్న భోజనం పెడుతు విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు,నోటు బుక్కు ఇస్తూ,ఉచితంగా యూనిఫామ్స్ అందజేస్తున్నప్పటి ప్రభుత్వ పాఠశాలల్లో గురుకులాలతో కలిపితే 22 లక్షల మంది విద్యను కొనసాగి స్తున్నారు. విపరీతలు ఫీజులను వసూలు చేస్తున్న ప్రైవేటు పాఠశాలల్లో లక్షలకగా విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నాడు రాష్ట్రంలో కొనసాగుతున్న 21,863 ప్రభుత్వ, స్థా సంస్థల పాఠశాలల్లో 1,08,910 మంది ఉపాధ్యాయు పనిచేస్తున్నారు. 21,863 పాఠశాలల్లో 192 స్కూల్స్ జీరో ఎన్టీల్ మెంట్ ఉంది.

# నేటి నుంచి దరఖాస్తులు




**హైదరాబాద్,అక్టోబర్08:**తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మరోసారి పెద్ద ఎత్తున ఉద్యోగాల భర్తీ ప్రక్రియను ప్రారంభించింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న డిపోల్లో సిబ్బంది కొరతను తీర్చడానికి ఈ నియామకాలను చేపట్టనున్నట్లు అధికారులు ప్రకటించారు. మొత్తం 1,743 పోస్టులు ఈసారి భర్తీ చేయనున్నారు.అందులో 1,000 డ్రైవర్ పోస్టులు,743 శ్రామిక్ (మెకానికల్ వర్కర్లు) పోస్టులు ఉన్నాయి.ఈ ఉద్యోగాల కోసం దరఖాస్తు ప్రక్రియ నేడు ప్రారంభం అవుతుండగా,ఈ నెల 28వ తేదీ వరకు అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు.అభ్యర్థులు దరఖాస్తు చేసుకునే ముందు అర్హతలు,వయోపరిమితులు, అవసరమైన పత్రాలు,ఇతర నిబంధనలను జాగ్రత్తగా పరిశీలించాలని అధికారులు సూచించారు.డ్రైవర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలనుకునే అభ్యర్థులు 22 నుండి 35 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలి.అలాగే, డ్రైవింగ్ లైసెన్స్,అనుభవం వంటి సర్టిఫికెట్లు తప్పనిసరిగా ఉండాలి. శ్రామిక్ (మెకానికల్ వర్కర్) పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు 18 నుండి 30 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలి. అయితే,కేటగిరీల అభ్యర్థులకు వయోపరిమితిలో 5 సంవత్సరాల సడలింపు ఇవ్వబడింది. ఇది సామాజిక న్యాయ పరిరక్షణ దృష్ట్యా తీసుకున్న కీలక నిర్ణయం.ఎంపిక ప్రక్రియలో అర్హత పరీక్షలు,నైపుణ్య పరీక్షలు,అలాగే శారీరక సామర్థ్య పరీక్షలు ఉండే అవకాశం ఉంది.ఆసక్తి గల అభ్యర్థులు పూర్తి వివరాలను తెలుసుకోవడానికి మరియు దరఖాస్తు చేసుకోవడానికి ను సందర్శించవచ్చు. దరఖాస్తు సమర్పణలో ఏవైనా పొరపాట్లు జరగకుండా జాగ్రత్తగా పత్రాలను అప్‌లోడ్ చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం ఈ నియామకాల ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పించడమే కాకుండా, సేవలను మరింత బలోపేతం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.ఈ నియామకాలు పూర్తయితే, రవాణా సేవల సమర్థత పెరుగుతుందని, అలాగే గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడతాయని అంచనా.

# ఈక్రాప్ నమోదు గడువు 25 వరకు పొడిగింపు




**హైదరాబాద్,అక్టోబర్08:** ఈ ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ఈక్రాప్ నమోదు గడువును ప్రభుత్వం ఈ నెల 25వ తేదీ వరకు పొడిగించింది. సామాజిక తనిఖీ,సవరింపులు,మార్పుచేర్పులకు ఈ నెల 30వ తేదీ వరకు అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈక్రాప్ తుది జాబితాను ఈ నెల 31న రైతు సేవా కేంద్రాల్లో ప్రదర్శించనున్నట్లు వివరించారు.గతంలో ఈక్రాప్ నమోదుకు వెళ్తే సాంకేతిక సమస్య వల్ల నమోదు చేయలేదని,ఇప్పుడు అటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని,ప్రభుత్వం గడువు పెంచినందుకు తమకు మంచి జరుగుతుందని రైతులు చెబుతున్నారు.రైతులు పండించిన పంటల సేకరణ,ప్రకృతి వైపరీత్యాల సమయంలో నష్టపోయిన పంటలకు పరిహారం చెల్లింపునకు ప్రభుత్వం ఈక్రాప్ ను ప్రామాణికంగా తీసుకుంటోంది. పంటల సాగు ప్రారంభమై రెండు నెలలు దాటినా కూడా కృష్ణా జిల్లాలో ఈక్రాప్ నమోదు అనుకున్న స్థాయిలో జరగడం లేదని రైతులు చెబుతున్నారు.ఈ ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో వ్యవసాయశాఖ సహాయకుల బదిలీలు రైతులకు శాపంగా మారాయి. ప్రభుత్వం తొలుత సెప్టెంబర్ నెలాఖరుకు గడువు తేదీని నిర్దేశించింది. జిల్లాలో ఈక్రాప్ నమోదులో ఇబ్బందులు తలెత్తడం వల్ల పంట నమోదు ముందుకు సాగలేదు. ప్రారంభం నుంచి కూడా పంట నమోదు ప్రక్రియ రైతులను ఆందోళనకు గురిచేస్తోంది. నమోదుకు రైతు సేవా కేంద్రాల చుట్టూ అన్నదాతలు ప్రదక్షణలు చేస్తున్నారు. రైతులు క్షేత్రస్థాయిలో సాగు చేసిన పంటలను పరిశీలించి వాటి వివరాలను వీఏఏలు ఈక్రాప్ నమోదు చేయాల్సి ఉంది. ఈ సీజన్ ప్రారంభంలో ఉమ్మడి కృష్ణా జిల్లాలో 475 మంది వీఏఏలను బదిలీ చేశారు. జిల్లాలో 3,55,824 హెక్టార్లలో రైతులు ఖరీఫ్ ను సాగు చేస్తున్నారు. ఈసారి ఈకేవైసీని నోటిఫైడ్ పంటలకు మాత్రమే పరిమితం చేసినట్లు వ్యవసాయశాఖ అధికారులుపేర్కొన్నారు.రాష్ట్రవ్యాప్తంగాఇంకావ్యవసాయ,ఉద్యాన,పట్టు,సావ రాజిక అడవులు,సాగు చేయని బీడు భూములను ఈపంటలో నమోదు చేయాల్సి ఉంది.సచివాలయ ఉద్యోగులు బదిలీ కావడం,కొత్త ప్రాంతాల్లో సిబ్బంది భూ సర్వే నంబర్లు గుర్తించలేకపోవడం, గత రెండు నెలలు అధికారులుయూరియా సరఫరాపైనే పూర్తిస్థాయిలో దృష్టి పెట్టడం,సాంకేతిక సమస్యలు వంటి కారణాలతో ఈక్రాప్ నమోదులో ఇబ్బందులు తలెత్తాయని రైతులు చెబుతున్నారు. పంట నమోదులో జాప్యం జరిగి తాము పంటను ఈ క్రాప్ చేయించుకోలేకపోతే తర్వాత ఆర్థిక ఇబ్బందులు పడాల్సి వస్తుందని గతంలో జరిగిన ఘటనలను గుర్తుకు తెచ్చుకుని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రకృతి విపత్తులు సంభవించిన సమయంలో తాము పెట్టిన పెట్టుబడి గంగలో కలిసిపోతుందన్నారు.

# పార్లమెంటరీ 68వ సదస్సులో స్పీకర్ అయ్యన్నపాత్రుడు



**లండన్,అక్టోబర్08:** లండన్ లోని ఇండియా హౌస్లో స్పీకరు అయ్యన్నపాత్రుడు,ఇతర ప్రముఖులు విజయవాడ :ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు బార్బడోస్లో జరగనున్న 68వ కామన్వెల్త్ పార్లమెంటరీ సదస్సు (సిపిసి) లో పాల్గొంటారు.మంగళవారం నుండి ఈ నెల 10వ తేదీ వరకు ఈ సదస్సు జరగనుంది. ఈ సదస్సులో పాల్గొనేందుకు ఆయన మంగళవారం లండన్ నుండి బార్బడోస్లోని బ్రిడ్జిటౌన్కు బయలుదేరి వెళ్లారు. కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ (సిపిఏ) ఆంధ్రప్రదేశ్ శాఖ తరఫున ఆయన ప్రతినిధిగా హాజరవుతున్నారు.స్పీకర్ తో పాటు శాసనసభసెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ సూర్యదేవర కూడా ఉన్నారు.కామన్వెల్త్ దేశాలలోని శాసనసభల సభాధ్యక్షులు తమ అనుభవాలను పంచుకోవడానికి,ఆలోచనలను మార్పిడి చేసుకోవడానికి మరియు ఆధునిక శాసనసభలు ఎదుర్కొంటున్న కీలక సమస్యలను చర్చించడానికి ఈ సదస్సు ఒక ప్రపంచ వేదికను అందిస్తుంది.68వ సిపిసి సదస్సుకు బార్బడోస్ పార్లమెంట్ మరియు సిపిఏ బార్బడోస్ శాఖ ఆతిథ్యం ఇస్తున్నాయి. కామన్వెల్త్ పార్లమెంటేరియన్ల అతిపెద్ద సమావేశంగా సిపిసికి పేరుంది. ఈ సదస్సుకు కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ (సిపిఏ) సభ్య దేశాల నుండి స్పీకర్లు, సభాధ్యక్షులు,పార్లమెంట్ సభ్యులు మరియు పార్లమెంటరీ సిబ్బంది హాజరవుతారు. జాతీయ,రాష్ట్ర,ప్రాంతీయ మరియు ప్రాదేశిక శాసనసభలను ఒకే వేదికపైకి తీసుకువచ్చే ఏకైక పార్లమెంటరీ సంఘం సిపిఏ. సిపిఏ సభ్యత్వంలో దాదాపు 180 పార్లమెంట్లు మరియు శాసనసభలు ఉన్నాయి. భారత బృందానికి లోక్సభ స్పీకర్ ఓం బిర్లా నాయకత్వం వహిస్తారు. ఈ పర్యటన సందర్భంగా స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ,ఆంధ్రప్రదేశ్ శాసనసభ తరఫున 685 కామన్వెల్త్ పార్లమెంటరీ సదస్సు,సిపిఏ జనరల్ అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహించడం మాకు సంతోషంగా ఉంది.సిపిఏ వార్షిక సదస్సు కామన్వెల్త్ పార్లమెంట్లలోని సహచరులతో ఉత్తమ పద్ధతులను పంచుకోవడానికి, నేర్చుకోవడానికి సభ్యులకు అద్భుతమైన అవకాశం కల్పిస్తుంది. ఈ అనుభవం ఆంధ్రప్రదేశ్ శాసనసభ పనితీరును మరింత మెరుగుపరచడంలో సహాయపడుతుందని నేను ఆశిస్తున్నాను," అని అన్నారు.ది కామన్వెల్త్ గ్లోబల్ పార్టనర్ అనే ప్రధాన ఇతివృత్తంతో 68వ సిపిసి సదస్సు జరగనుంది. ప్రజాస్వామ్యానికి మద్దతుగా పార్లమెంట్లను బలోపేతం చేయడం, పార్లమెంట్లను మార్చేందుకు సాంకేతికత మరియు కృత్రిమ మేధ (ఎఐ) ను ఉపయోగించడం, ప్రపంచ ఆరోగ్యంపై వాతావరణ మార్పుల ప్రభావాన్ని పరిశీలించడం, శాసనసభలపై విశ్వాసం పెంచడంఖ వంటి అనేక అంశాల పై ఈ సదస్సులో చర్చిస్తారు. ఆంధ్రప్రదేశ్ శాఖ ప్రతినిధిగా అయ్యన్నపాత్రుడు ప్రజాస్వామ్యానికి మద్దతుగా మన సంస్థలను బలోపేతం చేయడం. ప్రజాస్వామ్యంలో విశ్వాసం మరియు పారదర్శకతను పెంచడం: పార్లమెంట్లు, ఎన్నికలలో ఆర్థిక పారదర్శకత., జాతీయ పార్లమెంట్లు వర్సెస్ ప్రాంతీయ, ప్రాదేశిక బదిలీ చేయబడిన శాసనసభలు: అధికారాల విభజనను రక్షించడం మరియు పరిరక్షించడంఖ అనే అంశాలపై జరిగే వర్క్షాప్లలో పాల్గొంటారు. ఇక రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ లండన్లో అయ్యన్నపాత్రుడు భేటీ అయ్యారు. 68వ కామన్వెల్త్ పార్లమెంటరీ సదస్సులో పాల్గొనేందుకు బార్బడోస్లోని బ్రిడ్జ్టను వెళ్తున్న భారత ప్రతినిధుల గౌరవార్థం యూకేలోని భారత హైకమిషనర్ లండన్లోని ఇండియా హౌస్లో విందు ఏర్పాటు చేశారు. ఈ విందులో స్పీకర్ అయ్యన్నపాత్రుడు రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ పాల్గొన్నారు.

# అప్పుల బాధతో ముగ్గురు రైతుల బలవన్మరణం



**హైదరాబాద్,అక్టోబర్08:** చేసిన అప్పులు తీర్చలేక, ఆర్థిక ఇబ్బందులతో రాష్ట్రంలోని వేర్వేరు జిల్లాలకు చెందిన ముగ్గురు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు.రాష్ట్రంలోని సిరిసిల్లా,హనుమకొండ,మహబూబాబాద్ జిల్లాల్లో ఈ సంఘటనలు చోటుచేసుకున్నాయి.స్థానికుల కథనం ప్రకారం సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం అచ్చన్నపేటకు చెందిన మొగిలి లక్ష్మణ్ (45)వేములవాడలోని రాజీవ్నగర్లో నివాసం ఉంటున్నారు.అద్దె వాహనాలతో జీవనోపాధి పొందుతూనే గ్రామంలో ఉన్న ఎకరంలో వ్యవసాయం చేస్తున్నాడు.రెండు బోర్లు వేసినా నీళ్లు పడకపోవడం,అద్దె వాహనాలు సరిగ్గా నడవకపోవడంతో అప్పులు పెరిగాయి.వీటిని తీర్చే స్థోమత లేక గత్యంతరం లేని పరిస్థితుల్లో సోమవారం పొలం వద్దకు వెళ్లిన లక్ష్మణ్ పురుగులమందు తాగి బలన్మరణానికి పాలపడ్డారు.అలాగే మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం నారాయణపురం శివారు పీక్లా తండాకుచెందిన గుగులోత్ భాస్కర్(40) శివారులో 3ఎకరాలలో వ్యవసాయం చేస్తున్నారు.అయితే సాగు కలిసిరాకపోగా, చేసిన అప్పులు పెరిగిపోయి,కుటుంబ ఖర్చులు ఎక్కువై ఆర్థికంగా ఇబ్బందిపడుతున్నారు. ఈక్రమంలో తనభూమికి పట్టాపాస్పుస్తకం లేకపోవడంతో దాన్ని అమ్ముకునే అవకాశం కూడా లేకుండాపోయింది. దీంతో అప్పులు తీర్చేమార్గం లేక ఇంటి ఆవరణలో ఉన్న పశువుల పాకలో ఉరేసుకునిఆత్మహత్య చేసుకున్నారు. అలాగే హనుమకొండ జిల్లా శాయంపేట మండలానికి చెందిన నాలికె అనిల్ (29)కు సొంతంగా ఎకరం భూమి ఉండగా,మరో నాలుగు ఎకరాలు కౌలుకు తీసుకొని మూడేళ్లుగా సాగు చేస్తున్నారు.వ్యవసాయ పెట్టుబడి నిమిత్తం సుమారు రూ.2 లక్షల వరకు అప్పు చేశారు.అయితే ఈ యేడు వేసిన పత్తి పంట వరుసగా కురిసిన వర్షాలతో దెబ్బతిన్నది.ఈ క్రమంలో పంట పెట్టుబడికి చేసిన అప్పు తీర్చే మార్గం కానరాక, తీవ్ర మనస్తాపానికి గురై ఇంట్లో గడ్డిమందు తాగి ప్రాణాలు తీసుకున్నారు.

# పిల్లలతో కేరింతలు.. ముంచుకొచ్చిన వరద నీటితో ఆరుగురి మృతి

**బెంగళూరు,అక్టోబర్08:**కర్ణాటక రాష్ట్రంలోని తుమకూరు జిల్లాలో విహారయాత్రకు వెళ్లిన ఒకుటుంబంలో విషాదం చోటుచేసుకొంది. మర్కోన హళ్లి ఆనకట్ట వద్ద జరిగిన ఈ ఘటన స్థానికులను, కలచివేసింది. రదాగా గడపాలని పిల్లలతో పిక్నిక్‌కు వచ్చిన ఓ కుటుంబంపైకి ఊహించని విపత్తు వచ్చిపడింది.మర్కోనహళ్లి డ్యామ్‌గేట్లు అకస్మాత్తుగా తెరుచుకోవడంతో.నలు గురు పిల్లలు సహా ఇద్దరు మహిళలు నీటి ప్రవాహంలో కొట్టుకుపోయారు. మొత్తంగా ఏడుగురు గల్లంతు కాగా.. అందులో ఆరుగురు మృతి చెందారు. మరొకరికి కోసం సహాయక బృందాలు ఇంకా గాలిస్తున్నాయి.తుమకూరు జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ అశోక్ కె.వి. ఈ దుర్ఘటనకు సంబంధించిన వివరాలనుమీడియాకు తెలియజేశారు. పిక్నిక్ కోసం సుమారు 15 మంది సభ్యులు డ్యామ్ ప్రాంతానికి వచ్చారని అన్నారు. వీరిలో ఏడుగురు నీటిలోకి దిగి ఆడుకుంటున్నట్లు తెలిపారు.అయితే అకస్మాత్తుగా డ్యామ్‌లోని సైఫన్ సిస్టమ్ తెరుచుకోవడంతో.ఒక్కసారిగా డ్యామ్ నుంచి శక్తివంతమైన నీటి ప్రవాహం కిందకు దూసుకువచ్చిందని చెప్పారు.ఇప్పటి వరకు ఇద్దరి మృతదేహాలు మాత్రమే వెలికి అయితే విషయం గుర్తించని నీటిలో ఉన్న ఆ ఏడుగురు.నీటి ఉధృతికి తట్టుకోలేక కొట్టుకుపోయారని పేర్కొన్నారు.అయితే అక్కడే ఉన్న మిగతా వాళ్లు వెంటనే స్థానికులు, పోలీసులకు సమాచారం అందించారని చెప్పారు.దీంతో హుటాహుటిన రంగంలోకి దిగి.నీటిలో గల్లంతు అయిన వారిని రక్షించే ప్రయత్నం చేశామన్నారు.

# వర్షాలతో దెబ్బతిన్న సోయాబీన్



**హైదరాబాద్,అక్టోబర్08:**రాష్ట్రంలోఇటీవల,ప్రస్తుతం కొన్ని జిల్లాల్లో కురుస్తున్న వర్షాలతో సోయాబీన్ పంట దెబ్బతినడంతో రైతాంగం ఆందోళన చెందుతోంది.రాష్ట్రంలోని నిర్మల్,ఆదిలాబాద్ తదితర జిల్లాల్లో సోయాబీన్ తోటలు పుష్పించే మరియు కోత దశలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు వర్షాలతో దెబ్బతిన్న సోయాబీన్ పంటను దెబ్బతీయడంతో రైతులు తీవ్రనష్టాలను చవిచూస్తున్నారు.వ్యవసాయ శాఖఅధికారుల అంచనాల ప్రకారం, నిర్మల్ జిల్లాలో 1.05 లక్షల ఎకరాల్లో,ఆదిలాబాద్ జిల్లాలో 50 వేల ఎకరాల్లో సోయాబీన్ సాగు చేశారు.నిర్మల్ జిల్లాలో దాదాపు 72 వేలమంది రైతులు సోయాబీన్ పంటను పండించగా, ఆదిలాబాద్జిలాలో 40 వేల మంది ఈ పంటను సాగు చేన్నారు.అయితే వర్షాలతో సోయాబీన్ దెబ్బతిని ఎకరానికి దిగుబడి 5నుండి 3 క్వింటాళ్లకు పడిపోయి రైతులు నష్టంపోయారు. వర్షాల వల్ల జరిగిన నష్టం కారణంగా దిగుబడి బాగా తగ్గిందని రైతులు తెలిపారు. చాలా మంది ఎకరానికి రూ.20 వేల కంటే ఎక్కువ పెట్టుబడి పెట్టారని, కానీ వారి రాబడి ఎకరానికి రూ.15 వేలకు పడిపోయిందని వాపోయారు. దీనికి తగినట్లుగా సాగు పెట్టుబడులు రాబడిని మించిపోయాయి. సోయాబీన్ కు కనీస మద్దతు ధరగా కేంద్ర ప్రభుత్వం క్వింటాలుకు రూ.5,328గా నిర్ణయించగా, గత కొన్ని రోజులుగా పంట కోతలు కొనసాగుతున్నాయి.

# ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కొత్త దిశ



>>ఎరుగుతున్న సంకేతమని అన్నారు.కొత్త ప్రణాళికలు,కేంద్ర సహకారం నవంబర్ 14-15 తేదీల్లో విశాఖపట్నంలో సీఐఐ భాగస్వామ్య సదస్సు నిర్వహించనున్నట్లు లోకేశ్ ప్రకటించారు.ఈ సదస్సు ద్వారా మరో ..10 ట్రిలియన్ పెట్టుబడులు ఆకర్షించడం లక్ష్యమని చెప్పారు. పెట్టుబడిదారులు ఎదుర్కొనే సమస్యలను పరిష్కరించేందుకు తాను వ్యక్తిగతంగా వాట్సాప్‌లో అందుబాటులో ఉంటానని చెప్పారు. రాష్ట్రాల మధ్య ఆరోగ్యకరమైన పోటీ దేశాభివృద్ధికి దోహదం చేస్తుందని, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ నుంచి పూర్తి సహకారం అందుతోందని ఆయన తెలిపారు.



## మూడు దగ్గు మందులపై తెలంగాణ ఆంక్షలు




**హైదరాబాద్, అక్టోబర్08:** చిన్నారుల ఆరోగ్య భద్రతను కాపాడేందుకు తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాముఖ్యమైన నిర్ణయం తీసుకుంది. తీవ్రమైన అనారోగ్యం, మరణాలకు కారణమవుతున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న మూడు దగ్గు సిరప్‌ల విక్రయాలపై ప్రభుత్వం తక్షణ నిషేధం విధించింది. రీలైఫ్, రెస్పిఫ్రెష్‌టీఆర్ సిరప్‌ల విక్రయాన్ని పూర్తిగా ఆపాలని ఆదేశాలు జారీ చేసింది. అంతకుముందే కోల్డ్‌రిఫ్ సిరప్‌పై కూడా నిషేధం అమల్లో ఉంది. ఇతర రాష్ట్రాల్లో ఘటనలు–అప్రమత్తమైన తెలంగాణమధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో కోల్డ్‌రిఫ్‌సిరప్ వాడకం కారణంగా 16 మంది చిన్నారులు మృతి చెందడంతో ఈ నిర్ణయానికి తెలంగాణ ప్రభుత్వం దారితీసింది. కాంచీపురం కేంద్రంగా ఉన్నస్రెసన్ ఫార్మాస్యూటికల్స్ తయారు చేసిన ఈ సిరప్‌పై ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ కూడా విచారణ ప్రారంభించింది. రాష్ట్రంలోని అన్ని ఆసుపత్రులు, ఫార్మసీలు ఈ నిషేధాన్ని వెంటనే అమలు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. తల్లిదండ్రులు వైద్యుల సూచన లేకుండా పిల్లలకు దగ్గు లేదా జలుబు మందులు ఇవ్వకూడదని స్పష్టంగా హెచ్చరించింది.

## బాణాసంచా తయారీ కేంద్రంలో అగ్ని ప్రమాదం ఆరుగురు మృతి



**హైదరాబాద్, అక్టోబర్07:** ఏపీకి చెందిన కోనసీమ జిల్లాలోని రాయవరంలో బాణాసంచా తయారీ కేంద్రంలో భారీఅగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఆరుగురు కార్మికులు మంటలలోచిక్కి ప్రాణాలు కోల్పోయారు. అంతేకాకుండా మరోఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు, వారిని అంబపర్తిప్రభుత్వాసుపత్రికి తరలించారు. పేలుడు సమయంలో సుమారు 40 మంది కార్మికులు కేంద్రంలో విధుల్లో ఉన్నారు. పేలుడు ధాటికి షెడ్డు గోడ కుప్పకూలి, గోడ శిథిలాల కింద మరికొందరు ఉండే అవకాశం ఉందని భావిస్తున్నారు. స్థానికులు సమాచారం అందించడంతో అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ఘటనను రామచంద్రపురం ఆర్డీవో పరిశీలించారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఈ ఘోర ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన ప్రస్తావించినట్లు, ఘటనా స్థలానికి వెళ్లి సహాయక చర్యలను పర్యవేక్షించమని ఉన్నతాధికారులను ఆదేశించారు. క్షతగాత్రులకు తక్షణమే అత్యుత్తమ వైద్య సాయం అందించమని సూచించారు. అదేవిధంగా, బాధిత కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని తెలిపారు.

## భారత మీడియా వినోద రంగం 2027కి రూ.3 లక్షల కోట్ల మార్క్

**న్యూఢిల్లీ, అక్టోబర్08:** భారత మీడియా మరియు వినోద రంగం గణనీయమైన వేగంతో అభివృద్ధి చెందుతోంది. కంటెంట్, సృజనాత్మకత, సాంకేతికత కలయికతో ఈ రంగం ఆర్థిక వ్యవస్థలో కీలకమైన ప్రేరక శక్తిగా మారింది. 2024లో ఈ రంగం రూ. 2.5లక్షల కోట్ల విలువను సాధించి, 2027నాటికి రూ.3 లక్షల కోట్లు దాటుతుందని టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా చైర్మన్ అనిల్ కుమార్ లహోటి అంచనా వేశారు. కంటెంట్, సాంకేతికత, ఆవిష్కరణల ద్వారా రంగం వేగవంతమైన వృద్ధి ఫిక్కీ ఫ్రేమ్స్ 25వ సదస్సులో లహోటి మాట్లాడుతూ, ఈ రంగం భవిష్యత్తులో ఉండవలసిన కీలక అంశాలను పంచుకున్నారు. గత ఏడాదిలో టెలివిజన్, ప్రసార విభాగం నుండి ఒక్క రూ. 68,000 కోట్లు ఆదాయం వచ్చినట్లు పేర్కొన్నారు. అనలాగ్ నుంచి డిజిటల్, 4కే ప్రసారాల వరకు ఈ రంగం సాంకేతికంగా పురోగతి సాధించింది. స్మార్ట్ గిజులు, 5జి, వీగిగి ప్లాట్‌ఫారమ్‌ల రాకతో వినియోగదారుల సంఖ్య 60 కోట్లకు చేరింది. అయితే, దేశంలోని 190 మిలియన్ల గృహాల్లో ఇప్పటికీ సంప్రదాయ లీనియర్ టెలివిజన్ ఆధిపత్యంగా ఉంది. లహోటి చెప్పారు, వేగవంతమైన వృద్ధిని సమర్థవంతంగా నిర్వహించడానికి నియంత్రణ మరియు ఆవిష్కరణల మధ్య సమతుల్యత అవసరం. ట్రాయ్ విధానం క్రమబద్ధమైన వృద్ధిని ప్రోత్సహించడం, వినియోగదారులకు పారదర్శకతను కల్పించడం, చిన్న సంస్థల ప్రయోజనాలను కాపాడటం లక్ష్యంగా ఉంది. వ్యాపార ప్రక్రియలను సులభతరం చేయడం, నిబంధనలను సరళీకరించడం కోసం అనేక మార్పులుచేసింది. కేబుల్, టెలికమ్యూనికేషన్‌చట్టాల్లో సవరణలు, 2023 కింద ప్రతిపాదించిన కొత్త అధికారాల వ్యవస్థ దిశగా అడుగులు అన్నీ ఈ మార్పుల్లో భాగంగా ఉన్నాయి. భవిష్యత్ ప్రణాళికలలో ప్రధాన నగరాల్లో డిజిటల్ రేడియో ప్రసారం ప్రారంభించడం, నీలిరేడియోని ఆధునికీకరించడం, ఒకే టెక్నాలజీ ప్రమాణాన్ని పాటించడం, 13 నగరాల్లో కొత్త ఫ్రీక్వెన్సీల వేలం వేయడం వంటిఅంశాలు ఉన్నాయి.

## కరూర్ తొక్కిసలాట .. స్పందించిన రిషబ్ శెట్టి




**చెన్నై, అక్టోబర్08:** తమిళనాడులో కరూర్‌లో జరిగిన తొక్కిసలాట ఘటన పై తాజాగా ప్రముఖ నటుడు, దర్శకుడు రిషబ్ శెట్టి కూడా దీనిపై స్పందించారు. ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఆయన ఈఘటనను తీవ్రంగా బాధించేదిగా'అభివర్ణించారు. ఈ దుర్ఘటన ఒకరి తప్పిదం వల్ల జరగదని, ఇది సమష్టివైఫల్యమే అయిఉంటుందని అభిప్రాయపడ్డారు. ఈ ఘటన దురదృష్టకరమని ఆయనఅన్నారు. కరూర్ ఘటనపైస్పందించడానికి తనకు మాటలు రావడం లేదని, ఎంతోమంది ప్రాణాలు కోల్పోవడం నిజంగా దురదృష్టకరమని ఆయన అన్నారు. అందరూ ఒకేసారి రావడం వల్ల అభిమానులను లేదా పార్టీ కార్యకర్తలను నియంత్రించడంలో లోపం జరిగి ఉండవచ్చని అభిప్రాయపడ్డారు. ఉద్దేశపూర్వకంగా ఇలాంటి ప్రమాదాలు జరగవని ఆయన వ్యాఖ్యానించారు. మనం తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఇలాంటి దుర్ఘటనలు జరిగినప్పుడు పోలీసులు, ప్రభుత్వాన్ని నిందించడం చాలా సులభమని, కానీ జనసమూహాన్ని నియంత్రించడంలో చాలా ఇబ్బందులు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. ప్రచార ర్యాలీ విషాదాన్ని మిగిల్చిన విషయం సినిమా ప్రియులు నటీనటులను ఆరాధిస్తారని, గుడులు కూడా కడతారని గుర్తుచేశారు. అగ్ర హీరోల చిత్రాలు విడుదలైన సమయంలో పాలాభిషేకాలు చేయడం కూడా చూస్తుంటామని తెలిపారు. గతనెల 27న కరూర్‌లో టీవీకే చీఫ్, ప్రముఖ నటుడు విజయ్ నిర్వహించిన ఎన్నికల ప్రచార ర్యాలీ విషాదాన్ని మిగిల్చిన విషయం తెలిసిందే. తొక్కిసలాట జరిగి 41 మంది ప్రాణాలు కోల్పోయారు. 60 మంది గాయపడ్డారు.

## శిల్పాశెట్టి దంపతులకు హైకోర్టు షాక్



**బాలీవుడ్, అక్టోబర్08:** రూ.60 కోట్ల మోసం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న బాలీవుడ్ నటి శిల్పా శెట్టి మరియు ఆమె భర్త రాజ్ కుంద్రాకు బాంబే హైకోర్టు గట్టి ఎదురుదెబ్బ ఇచ్చింది. విదేశాలకు వెళ్లేందుకు అనుమతి కోరుతూ వారు దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు తిరస్కరించింది. న్యాయస్థానం స్పష్టం చేసింది“వారిద్దరూ విదేశీ పర్యటనకు వెళ్లాలంటే ముందుగా రూ.60 కోట్ల మొత్తాన్ని డిపాజిట్ చేయాలి, ఆ తర్వాతే పిటిషన్‌పై విచారణ కొనసాగుతుంది”అని. శిల్పా శెట్టి దంపతులు ఓ వ్యాపారవేత్తను రూ.60 కోట్ల మేర మోసం చేశారన్న ఆరోపణలపై కేసు ఎదుర్కొంటున్నారు. ఈ కేసులో ముంబయి పోలీసుల ఆర్థిక నేరాల విభాగం లుకౌట్ సర్క్యులర్ జారీ చేసింది. దీంతో వారు దేశం విడిచి వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. విదేశీ పర్యటనకు కోర్టు నో శిల్పా శెట్టి అక్టోబర్ 25 నుండి 29 వరకు శ్రీలంకలోని కొలంబో నగరంలో ఓ యూట్యూబ్ ఛానల్ కార్యక్రమంలో పాల్గొనాలని అనుకున్నారు. ఈ నేపథ్యంలో, లుకౌట్ నోటీసు కారణంగా ఆమె హైకోర్టు అనుమతి కోరారు. విచారణ సమయంలో కోర్టు ఆమె న్యాయవాదిని ప్రశ్నించింది“ఈ ఈవెంట్‌కి అధికారిక ఆహ్వానం ఉందా?” అని. న్యాయవాది సమాధానంగా“ప్రస్తుతం ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారు, కోర్టు అనుమతి వస్తే అధికారిక ఆహ్వానం అందుతుంది” అన్నారు. అయితే కోర్టు ఈ వివరణను అంగీకరించలేదు. రూ.60 కోట్లు ముందుగా డిపాజిట్ చేయాలనే షరతు విధిస్తూ, ఆమె పిటిషన్‌ను తిరస్కరించింది.

## రైతుల కంటే విద్యార్థుల ఆత్మహత్యలే ఎక్కువ.. ఎక్కడంటే?



**హైదరాబాద్, అక్టోబర్08:** తెలంగాణ రాష్ట్రంలో గతంలో రైతుల ఆత్మహత్యలు పెద్ద సమస్యగా మారాయి. అప్పుల భారాలు, పంటల నష్టం, సరైన మార్కెట్ ధరల లేమి వంటి కారణాల వల్ల రైతులు అనేక సవాళ్లను ఎదుర్కొన్నారు. పేద రైతుల జీవన పరిస్థితులు, ఆర్థిక ఒత్తిడులు రైతుల మానసిక స్థితిపై ప్రభావం చూపించాయి. పల్లె ప్రాంతాల్లో ఈ సమస్య మరింత తీవ్రంగా కనిపించింది. వార్తల్లో తరచుగా రైతుల ఆత్మహత్యలు ఉండడం, సమాజంలో ఆందోళన కలిగించేది. అయితే.. గత పదేళ్లలో మారిన పరిస్థితులు, సాగునీటి విస్తరణ, ప్రభుత్వాల విధానాల కారణంగా ప్రస్తుతం రైతు ఆత్మహత్యల సంఖ్య గణనీయంగా తగ్గడం కొంతవరకు ఊరట కలిగించే అంశం. కానీ ఈ సానుకూల మార్పుతో పాటుగా.. సమాజంలో మరో చీకటి కోణం ఆందోళన కలిగిస్తోంది. జాతీయ నేర రికార్డుల బ్యూరో విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం.. తెలంగాణలో రైతు ఆత్మహత్యలు గణనీయంగా తగ్గుముఖం పట్టినప్పటికీ. యువతరం భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపేలా విద్యార్థుల ఆత్మహత్యలు ఆందోళనకర స్థాయిలో పెరిగాయి. రాష్ట్రంలో రైతు ఆత్మహత్యల కంటే విద్యార్థుల ఆత్మహత్యలు దాదాపు 10 రెట్లు అధికంగా పెరగటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. తెలంగాణలో రైతు ఆత్మహత్యల సంఖ్య తక్కువ ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో రైతు ఆత్మహత్యల సంఖ్య తక్కువగా ఉన్నప్పటికీ. విద్యార్థుల ఆత్మహత్యల పెరుగుదల తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. విదిళితీ తాజా గణాంకాల ప్రకారం. 2023 సంవత్సరంలో తెలంగాణలో 582 విద్యార్థుల ఆత్మహత్యలు నమోదయ్యాయి. ఇది అదే సంవత్సరంలో నమోదైన 58 రైతు ఆత్మహత్యల కంటే దాదాపు 10 రెట్లు అధికం. తెలంగాణలో రైతు ఆత్మహత్యలు 2015లో 1,358 ఉండగా. 2023 నాటికి అవి గణనీయంగా తగ్గి 58కి చేరుకున్నాయి. ఇదే కాలంలో. విద్యార్థుల ఆత్మహత్యలు 2015లో 481 నుంచి 582కిపెరిగాయి. వ్యవసాయ కుటుంబాలుఎక్కువగా ఉన్నమహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో రైతు ఆత్మహత్యలు 900 నుంచి 4,009 వరకు అధికంగా నమోదయ్యాయి. రాష్ట్రాల కంటే ఎక్కువగా ఉండటం విద్యార్థుల ఆత్మహత్యల విషయానికి వస్తే.. తెలంగాణలో వారి సంఖ్య ఆంధ్రప్రదేశ్, కేరళ, పంజాబ్, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాల కంటే ఎక్కువగా ఉండటం గమనార్హం. ఆయా రాష్ట్రాల్లో 200 నుంచి 400 మధ్య విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతుంటే తెలంగాణ ఆ సంఖ్య దాదాపు 600కు చేరువగా ఉంది. మరోవైపు 2023లో ప్రభుత్వ ఉద్యోగుల (రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ విభాగాలు) ఆత్మహత్యలు కూడా రైతుల కంటే ఎక్కువగా ఉన్నాయి. ఆ సంవత్సరంలో 96 మంది ప్రభుత్వ ఉద్యోగులు ఆత్మహత్య చేసుకున్నారు.

## పానీ పూరి తింటే ఆరోగ్యానికి మేలా?



పానీ పూరి అంటే చాలా మందికి ఇష్టమైన స్నాక్. చాట్ స్టాల్స్‌లో ఈ రుచికరమైన వంటకం ఎప్పుడూ ఆకర్షణగా ఉంటుంది. అయితే దీనిని తినే ముందు ఒక విషయం గుర్తుంచుకోవాలి ఇది హైజీనిక్‌గా తయారైందా అనే విషయం. రోడ్డు పక్కన విక్రయించే పానీ పూరి చాలాసార్లు శుభ్రతా ప్రమాణాలు పాటించకుండా తయారవుతుంది. అలా తింటే కడుపు సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. అయితే, పరిశుభ్రమైన నీరు, తాజా పదార్థాలతో తయారు చేసిన పానీ పూరి ఆరోగ్యానికి ఉపయోగకరమని నిపుణులు చెబుతున్నారు. పానీ పూరి నీటిలో పుదీనా, చింతపండు, అల్లం, కొత్తిమీర వంటి పదార్థాలు ఉండటం వల్ల శరీరానికి పలు రకాల లాభాలు కలుగుతాయి. పానీ పూరిలో దాగి ఉన్న ఆరోగ్య ప్రయోజనాలు హృదయ ఆరోగ్యం: చింతపండు, అల్లం రక్తనాళాలను సడలించి గుండె పనితీరును మెరుగుపరుస్తాయి. డిటాక్స్ ప్రయోజనం: పుదీనా, కొత్తిమీర శరీరంలో ఉన్న విషపదార్థాలను బయటకు పంపడంలో సహాయపడతాయి. జీర్ణక్రియ:ఈ నీరు కడుపులో గ్యాస్, అజీర్ణం తగ్గించి జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. రోగనిరోధక శక్తి: పానీ పూరి నీటిలో ఉండే యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు ఇమ్యూనిటీని పెంచుతాయి. మోత్ హెల్త్: పుదీనా, కొత్తిమీరలోని యాంటీ బాక్టీరియల్ లక్షణాలు నోటి బ్యాక్టీరియాను తగ్గించి దుర్వాసనను తొలగిస్తాయి. మానసిక శాంతి:పుల్లటి, తీపి రుచిమెదడులో సంతోషకరమైనహార్మోన్లను విడుదలచేసిఒత్తిడినితగ్గిస్తుంది. జాగ్రత్తలు ఎప్పుడూ హైజీనిక్‌గా ఉన్న స్టాల్స్‌లో మాత్రమే పానీ పూరి తినండి. కలుషిత నీటితో తయారైన పానీ పూరి కడుపు ఇన్‌ఫెక్షన్లు తెచ్చిపెట్టవచ్చు. ఇంటి వద్దే తయారు చేసుకుని తింటే మరింత సురక్షితం.

## ఆరు రోజుల్లో రూ.290 కోట్ల కలెక్షన్!




**టాలీవుడ్, అక్టోబర్08:** దసరా సందర్భంగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన కాంతారచాప్టర్ 1సినిమాబాక్సాఫీస్‌వద్దఅద్భుతవిజయాన్నిసాధించింది. రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం విడుదలైన ఆరు రోజుల్లోనే కలెక్షన్ల సునామీ సృష్టిస్తోంది. అక్టోబర్ 2న విడుదలైన“కాంతార చాప్టర్ 1మొదటి రోజు నుంచే ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. నివేదికల ప్రకారం, ఆరు రోజుల్లో మొత్తం రూ.290.25 కోట్ల గ్రాస్ వసూలు చేసింది. ఇందులో మొదటి రోజు రూ.61.85 కోట్లు, రెండవ రోజు రూ.45.4 కోట్లు, మూడవ రోజు రూ. 55 కోట్లు, నాలుగో రోజు రూ.63 కోట్లు, ఐదవ రోజురూ.31.5 కోట్లు, ఆరవరోజు రూ.33.5 కోట్లు రాబట్టింది. వారాంతంలో కొద్దిగా వసూళ్లు తగ్గినా, సినిమాపై ఉన్న పాజిటివ్ టాక్‌తో ప్రేక్షకుల రద్దీ మాత్రం కొనసాగుతోంది. రిషబ్ శెట్టితో పాటు జయరామ్, రుక్మిణి వసంత్, గుల్షన్ దేవయ్య కీలక పాత్రల్లో నటించారు. 2022లో విడుదలైన సూపర్ హిట్ సినిమా కాంతారకు ఇది ప్రీక్వెల్‌గా తెరకెక్కింది. తుళునాడు ప్రాంతపు జానపద సంప్రదాయాలు, పూర్వీకుల ఆరాధన, భక్తి విశ్వాసాల నేపథ్యంలో ఈ కథ నడుస్తుంది.

## రెజ్లర్ అమన్ సెహ్రావత్ పై ఏడాది నిషేధం.. కారణం ఏంటంటే?



**న్యూఢిల్లీ, అక్టోబర్ 08:** పారిస్ ఒలింపిక్స్‌లో కాంస్య పతకం సాధించి భారత్‌కు గర్వకారణంగా నిలిచిన యువ రెజ్లర్ అమన్ సెహ్రావత్‌కు భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఐ) భారీ షాక్ ఇచ్చింది. క్రమశిక్షణారాహిత్యం కింద అతనిపై ఏడాది పాటు నిషేధం విధిస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. సీనియర్ ప్రపంచ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో నిర్దేశిత బరువు కంటే ఎక్కువగా ఉండటంతో ఈ కఠిన చర్యలు తీసుకున్నట్లు వెల్లడైంది. ఒక ఒలింపిక్ పతక విజేతపై దేశీయ సమాఖ్య “క్రమశిక్షణారాహిత్యం” కింద నిషేధం విధించడం భారత క్రీడా చరిత్రలో ఇదే మొదటిసారి కావడం గమనార్హం. ఇటీవల క్రొయేషియాలో సెప్టెంబర్ 13 నుంచి 21 వరకు సీనియర్ ప్రపంచ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్ జరిగింది. ఈ టోర్నీలో పతకంపై గట్టి ఆశలతో బరిలోకి దిగిన అమన్ పురుషుల 57 కేజీల ఫ్రీస్టైల్ విభాగంలో పోటీ పడాల్సి ఉంది. అయితే, పోటీలకు ముందు నిర్వహించే బరువు తూకంలో అతను విఫలమయ్యాడు. పరిమితికి మించి 1.7 కిలోలు ఎక్కువగా ఉండటంతో అధికారులు అతడిని పోటీల నుంచి అనర్హుడిగా ప్రకటించారు. అంతిమ్ పంఘల్ మాత్రమే మహిళల 53 కేజీల విభాగంలో ఈ టోర్నీలో భారత్ తరఫున అంతిమ్ పంఘల్ మాత్రమే మహిళల 53 కేజీల విభాగంలో కాంస్య పతకం సాధించింది. ఈ ఘటనను తీవ్రంగా పరిగణించిన భారత రెజ్లింగ్ సమాఖ్య, సెప్టెంబర్ 23న అమన్‌కు షోకాజ్ నోటీసు జారీ చేసి వివరణ కోరింది. దీనిపై సెప్టెంబర్ 29న అమన్ తన స్పందనను సమర్పించాడు. అయితే, అతని వివరణ సంతృప్తికరంగా లేదని క్రమశిక్షణ కమిటీ తేల్చిచెప్పింది. ఒలింపిక్ పతక విజేతగా ఉండి కూడా వృత్తిపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడంపైసమాఖ్య తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ”జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అన్నిరకాల రెజ్లింగ్‌కార్యకలాపాల నుంచి మిమ్మల్ని ఏడాది పాటు సస్పెండ్ చేస్తున్నాం. ఈ నిర్ణయమే అంతిమం”అని అమన్‌కు పంపిన లేఖలో రెజ్లింగ్ సమాఖ్య స్పష్టం చేసినట్లు ఈఎస్పీఎన్ తన కథనంలో పేర్కొంది. ఏ పోటీల్లోనూ పాల్గొనడానికి వీల్లేదని ఈ నిషేధ కాలంలో సమాఖ్య నిర్వహించే ఏ పోటీల్లోనూ పాల్గొనడానికి వీల్లేదని స్పష్టం చేసింది. ఈ వ్యవహారంలో అమన్‌తో పాటు అతని కోచింగ్ సిబ్బందిపై కూడా సమాఖ్య దృష్టి సారించింది. చీఫ్ కోచ్ జగ్‌మందర్ సింగ్‌తో పాటు మరో ముగ్గురు సహాయక సిబ్బందిని వివరణ కోరింది. ఛాంపియన్‌షిప్‌కు ముందు అథ్లెట్ బరువును పర్యవేక్షించడంలో ఎందుకు విఫలమయ్యారని వారిని ప్రశ్నించింది.

## దేశం కోసం ఏం చేయమన్నా చేస్తా: సంజు శాంసన్




**న్యూఢిల్లీ, అక్టోబర్08:** టీమిండియా వికెట్ కీపర్‌బ్యాటర్ సంజు శాంసన్ తన జట్టు కోసం ఎప్పుడూ త్యాగానికి సిద్ధమని ప్రకటించడం విశేషం. బ్యాటింగ్ ఆర్డర్‌లో చివరి స్థానంలో ఆడేందుకు, అవసరమైతే లెఫ్ట్ ఆర్మ్ స్పిన్ బౌలింగ్ చేయడానికి కూడా సిద్ధమని తెలిపాడు. ఇది ఒక నిజమైన టీమ్ ప్లేయర్ గుణాన్ని ప్రతిబింబిస్తుంది. సంజు శాంసన్ తన కెరీర్‌లో ఎన్నో టర్నింగ్ పాయింట్లను చూసిన క్రికెటర్. చిన్న వయస్సులోనే జూనియర్ జట్ల నుండి సీనియర్ ఇండియా జట్టులో అడుగు పెట్టాడు. ప్రారంభంలో ఫిక్స్ స్థానం లేని కారణంగా, బ్యాటింగ్ లో సరైన స్థిరత్వం రావడం కొంచెం కష్టమయ్యింది, కానీ తన పట్టుదల, కృషితో ఆటలో తన ప్రతిభను చూపాడు. ప్రతి మ్యాచ్‌లో సానుకూల శైలి, జట్టు కోసం త్యాగం చేయాలనే మనోభావం ఆయనను ఇతర క్రికెటర్లలో ప్రత్యేకంగా నిలిపింది. అవసరమైతే బ్యాటింగ్ ఆర్డర్‌లో చిట్టచివరన రావడానికే కాదు, లెఫ్ట్ ఆర్మ్ స్పిన్ బౌలింగ్ చేయడానికి కూడా సిద్ధమని సరదాగా వ్యాఖ్యానించాడు. గత కొంతకాలంగా టీ20 ఫార్మాట్‌లో ఓపెనర్‌గా రాణిస్తున్న సంజు శాంసన్, ఆసియా కప్‌లో మిడిల్ ఆర్డర్‌లో ఆడాల్సి వచ్చింది. ఈ మార్పుపై శాంసన్ మాట్లాడుతూ వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ జట్టులోకి తిరిగి రావడంతో శాంసన్‌ను మేనేజ్‌మెంట్ ఎక్కువగా 5వ స్థానంలో బ్యాటింగ్‌కు పంపింది. ఈ మార్పుపై శాంసన్ మాట్లాడుతూ, “భారత జెర్సీ ధరించిన తర్వాత దేనికీ కాదనలేం. ఆ జెర్సీ ధరించడానికి, డ్రెస్సింగ్ రూమ్‌లో ఉండటానికి నేను చాలా కష్టపడ్డాను. దేశం కోసం ఏ పని చేయమన్నా గర్వంగా చేస్తాను” అని పేర్కొన్నాడు. తన కెరీర్ ప్రయాణాన్ని గుర్తుచేసుకుంటూ, నేను అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టి పదేళ్లు పూర్తయింది. కానీ ఈ పదేళ్లలో ఆడింది కేవలం 40 మ్యాచ్‌లే. బయటి విమర్శల కన్నా నా అంతరాత్మపై దృష్టి గణాంకాలు పూర్తి కథను చెప్పలేవని నేను నమ్ముతాను. ఈ ప్రయాణంలో ఎదుర్కొన్న సవాళ్లను చూసి గర్వపడుతున్నాను. బయటి విమర్శల కన్నా నా అంతరాత్మపై దృష్టి పెట్టడం అలవాటు చేసుకున్నాను” అని శాంసన్ తెలిపాడు. ఆసియా కప్ 2025లో కీలక సమయాల్లో శాంసన్ రాణించాడు. పాకిస్థాన్‌తో జరిగిన ఫైనల్‌లో 24 పరుగులు, శ్రీలంకతో జరిగిన సూపర్ ఫోర్ మ్యాచ్‌లో 39 పరుగులు చేసి జట్టు విజయంలో తన వంతు పాత్ర పోషించాడు. అతని నిస్వార్థ వైఖరి, జట్టు పట్ల ఉన్న నిబద్ధత అందరినీ ఆకట్టుకుంటోంది.

## జపాన్ ప్రధాని ముందున్న సవాళ్లు



జపాన్ రాజకీయం మరోసారి కల్లోలంలో పడింది. మధ్యలోనే ప్రధాని పదవి ముగియడం, పార్టీలో అంతర్గత గొడవలు, ఆర్థిక సంక్షోభం, ప్రజల నమ్మకంకోల్పోవడం వంటి రణాలతో దేశంఅస్థిరతలోకి జారుకుంది. అయితే, ఈ సంక్షోభం ఒక చారిత్రక పరిణామానికి నాంది పలికింది. సనే తకైచి జపాన్ తొలి మహిళా ప్రధానమంత్రి గా బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ రాజకీయ సంక్షోభంలో పదవిని కోల్పోయిన మాజీ ప్రధాని ఎగేరు ఇషిబా. 2024 అక్టోబర్లో ప్రధాని అయిన ఆయన, కేవలం ఒక సంవత్స రంలోనే రాజీనామా చేయాల్సివచ్చింది. అవినీతి ఆరోపణలు, ఎన్నికల్లో ఘోర పరాజయాలు, లిబరల్ డెమొక్రటిక్ పార్టీ(ఎల్టిపి)పై ప్రజల్లోపెరిగిన అసంతృప్తి ఇందుకు ప్రధాన కారణాలు. దశాబ్దాల తర్వాత, ఎల్డీపీ పార్లమెంట్లో తన మెజారిటీని కోల్పోయింది. యెన్ విలువ పడి పోవడం, నిత్యావసరాల ధరలు పెరగడం, జీతాలు పెరగక పోవడం వంటి ఆర్థికసమస్యలు ప్రజల కోపానికి కారణమ య్యాయి. ఈ అంశాలతో పాటు, పార్టీలోని వారి ఒత్తిడి కారణంగా ఇషిబా రాజీనామా తప్పనిసరి అయ్యింది. ఇషిబా రాజీనామాతో ఎల్టిపిలో హోరాహోరీ పోటీ జరిగింది. ఈ పోటీలో సనే తకాయచి విజయం సాధించి, అక్టోబర్ మధ్య నాటికి పార్లమెంట్ ఆమోదంతో ప్రధానిగా ప్రమాణ స్వీకా రంచేయనున్నారు. ఆమె గెలుపు కేవలం జపాన్ తొలి మహిళా ప్రధాని కావడమే కాదు, కఠిన సంప్రదాయవాదభావజాలం కలిగిన నాయకురాలు అధికారంలోకి రావడం కూడా ఒక చారిత్రక ఘట్టం. జపాన్ ప్రధాని ముందున్న సవాళ్లు జపాన్ ప్రధాని ముందున్న సవాళ్లు షింజో అబేకు సన్నిహితురాలు ఆమె దివంగత ప్రధాని షింజో అబేకు అత్యంత సన్నిహితురాలు. అబే జాతీయవాద విధానాలను ముందుకు తీసుకెళ్లాలనే లక్ష్యం ఆమెకు ఉంది. దేశం మార్పు కోరుకుంటున్న సమయంలో, ఆమె విజయం మరింత గంభీరమైన రాజకీయ మార్పుకుసంకేతం. నూతన ప్రధాని ముందు ఉన్న సవాళ్లు చిన్నవి కావు. దేశంలో రాజకీయ స్థిరత్వాన్ని తీసుకురావడం, ఆర్థిక ఒత్తిళ్లను తట్టు కోవడం, సామాజిక సమస్యలను పరిష్కరించడం ఆమెకు అత్యంత కీలకం. జపాన్ చరిత్రలో తరచుగా ప్రధానులుతక్కువ కాలంలోనే పదవీ విరమణ చేయడం సర్వసాధారణం. ఇప్పుడు అదే పరిస్థితి మళ్లీ ఎదురవుతుందేమోనని జపనీయులు ఆందోళన చెందుతున్నారు. తకాయచి ముందు ఉన్న అతిపెద్ద సవాలు ఇదే. ముఖ్యమైన చట్టాలు, బడ్జెట్ ఆమోదం పొందాలంటే ప్రతిపక్షం మద్దతు అనివార్యం. ప్రతి పక్షంతో కలిసి పనిచేస్తూ, ప్రభుత్వాన్ని స్థిరంగా నడిపించ గలిగితేనే ఆమె నాయకత్వం నిల బడుతుంది. జపాన్ ఆర్థిక వ్యవస్థ దశాబ్దాలుగా స్తబ్దంగా ఉంది. యెన్ విలువ తగ్గిపో వడంతో జీవన వ్యయం పెరిగింది. అబే తరహాలోనే తకా యచి కూడా ప్రభుత్వవ్యయాన్ని పెంచేందుకు మొగ్గు చూపి నా, ప్రజలు కోరుకునేది మాత్రం జీతాల పెంపు, మెరుగైన జీవన ప్రమాణాలు. ఈ దిశగా ఆమె తీసుకునే చర్యలుఆమె పాలనకు కీలకం కానున్నాయి. వృద్ధ జనాభా పెరిగిన వృద్ధ జనాభా వల్ల సామాజిక సంక్షేమ ఖర్చులు పెరుగుతూ, దేశంపై మరింత ఆర్థిక భారం పడుతోంది. ఎన్నికల ఓటములు పార్టీ నాయకత్వంపై నమ్మకాన్ని దెబ్బతీశాయి. “జపాన్ ఫస్ట్ అనే నినాదంతో వలసలు, భద్రత, సైనిక బలోపేతంపై కఠిన వైఖరిని కోరుకునే వర్గాలు పార్టీలో బలంగా మారుతున్నాయి. తకాయచి కఠిన వైఖరి ఈ వర్గానికి అనుకూలంగా ఉన్న ప్పటికీ, ప్రజల అసంతృప్తిని తగ్గించాలంటే ఆమె సమన్వయం సాధించాల్సి ఉంటుంది. దేశీయ సవాళ్ల మాది రిగానే విదేశాంగ విధానం కూడా తకాయచికి కీలకం. ఆమె జపాన్ భద్రత కోసం బలమైన సైన్యం, అమెరికాతో పటి ష్టమైన భాగస్వామ్యం, చైనాపై కఠిన వైఖరిని కోరుకుంటారు. అమెరికాతో సంబంధాలు బలంగానే కొనసాగే అవకాశం ఉన్నా, తిరిగి అధికారంలోకి వచ్చిన డొనాల్డ్ ట్రంప్ వల్ల కొత్త చిక్కులు తలెత్తవచ్చు. జపాన్ రక్షణ ఖర్చులను జీడీపీలో 3.5శాతం వరకు పెంచాలని ట్రంప్ డిమాండ్ చేసే అవకా శంఉంది. ఈ ఒత్తిడిని సమర్థంగా ఎదుర్కొంటూ, అమెరికా మద్దతును నిలుపుకోవడం తకాయచికి ఒక సవాలు. ఆసియా పొరుగు దేశాలైన చైనా, దక్షిణ కొరియా పట్ల ఆమె వైఖరి కఠినంగా ఉండవచ్చు. అబే జాతీయవాదానికి మద్దతు, రాజ్యాంగంలోని ఆర్టికల్ 9 మార్పు సూచనలు, యాసుకునిమందిర సందర్శన వంటి అంశాలు ప్రాంతీయ ఉద్రిక్తతలను పెంచవచ్చు. అయినప్పటికీ, చైనా జపాన్కు ప్రధాన ఆమె భారతదేశం, ఆస్ట్రే లియా వంటి దేశాలతో సంబంధాలు బలోపేతం చేసి, క్వాడ్ కూటమిలో జపాన్ పాత్రను మరింత పెంచాలనుకుంటు న్నారు. జపాన్ ప్రధాని ముందున్న సవాళ్లుజపాన్ ప్రధాని ముందున్న సవాళ్లు ఐరన్ లేడీ సనే తకాయచి అధికారంలోకి రావడం రాజకీయం గా అనివార్యమైనప్పటికీ, ఇది పాత సంప్రదాయవాదానికి కొత్త చారిత్రక మలుపుగా మారింది. ఎల్ పి తన పట్టును నిలుపుకునే ప్రయత్నం చేస్తూనే, ఒక మహిళా నాయకురా లిని ప్రోత్సహించడం జపాన్ రాజకీయ మార్పుకు సంకేతం. తకాయచికి ముందు ఉన్న పరీక్షలు కఠినమైనవి. ప్రతిపక్షం తో సయోధ్య, ఆర్థిక స్థిరత్వం, విదేశాంగ సమతుల్యత. ఈ పరీక్షల ఫలితమే ఆమెను జపాన్ ఐరన్ లేడీగా మారుస్తుం దా లేదా మరో తాత్కాలిక ప్రధానిగా మిగిలిపోతుందా అన్నది నిర్ణయిస్తుంది. యుద్ధానంతర రాజకీయ స్థిరత్వం ముగిసిన తర్వాత, జపాన్లో ప్రారంభమైన ఈ కొత్త అధ్యాయం ఎంతవరకు కొనసాగుతుందో చూడాలి.